19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల



# అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి

**◆జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 16 :** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు అందుబాటులో ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం ధర్మపురి మండలంలో ఆయన పర్యటించారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు భారీ వర్షం కురియగా ఆయన పలు ప్రదేశాలు తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. అక్షాయి పల్లె వద్ద వంతెన పై నుండి నేరు ఫారుతున్న ప్రదేశాన్ని పరిశీలించి ప్రజలు ఎవరు దాటకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గోదావరి తీరంలో పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రాయపట్నం వంతెన వద్ద నీటి ప్రవహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రదేశాలను గుర్తించి నీటి మునగకుండా చర్యలు తీసుకోవాలని తీర ప్రాంత ప్రజలను ఎప్పటి కి అప్పుడు అప్రమత్తం

2లో

# వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తున్నాం

**◆గాయత్రి బ్యాంకు ఉపాధ్యక్షులు సోమిశెట్టి రవికుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 16 :** వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తున్నామని గాయత్రి బ్యాంకు ఉపాధ్యక్షులు సోమిశెట్టి రవికుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాయత్రి బ్యాంకు ముఖ్య కార్యాలయంలో బ్యాంకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఏర్పాటు చేసిన 25 ఏళ్లలో 7 లక్షల 88వేల వినియోగదారులను కల్గి రూ.3428.46 కోట్ల వ్యాపారాన్ని కలిగి మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు అవతరించిందన్నారు. త్వరలోనే బ్యాంకు 15 నూతన బ్రాంచీలను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నూతన బ్యాంకింగ్ సేవలు డైరెక్ట్ ఆర్టిజిఎస్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకవస్తున్నామన్నారు. పారదర్శకమైన సేవలు అందిస్తూ 2025 మార్చి 31 నాటికి బ్యాంకు డిపాజిట్లలో 21.30శాతం వృద్ధి సాధించి రూ.1790 కోట్ల 37 లక్షల డిపాజిట్లు కల్గి ఉన్నామన్నారు. రుణాల్లో 28.79 శాతం వృద్ధితో రూ.1353 కోట్ల 32 లక్షల రుణ విలువ, 474 కోట్ల పెట్టుబడులను కల్గి రూ.26 కోట్ల 7లక్షల నికర లాభాన్ని ఆర్జించామన్నారు. గాయత్రి ప్రమాదబీమా స్కీంతో ఇప్పటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన 566 ఖాతాదారులకు రూ.1లక్ష చొప్పున చెక్కులను వారి కుటుంబాలకు అందించామన్నారు. అనంతరం ప్రమాదవశాత్తు మృతి చెందిన గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఖాతాదారులైన కొలపాక దినేస్, నాగుల భరత్ కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున చెక్కులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు కార్య నిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్.రవి, డైరెక్టర్లు మల్లేషం, ప్రసాద్, సాంబమూర్తి, వాసాల శ్రీనివాస్, రాజముళి, సతీష్, కరుణశ్రీ, పద్మజ, విజయ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేస్తా



**◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 16 :** జర్నలిస్టులకు ఇంటిస్థలాల కేటాయింపుతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఏర్పాటు చేసుకోని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు కొంక వరప్రసాద్, ఉపాధ్యక్షులు రెంటం శంకర్,వడ్లూరి రవీందర్ లను మంత్రి అడ్లూరి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు పలు సమస్యలు మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా అవుతున్న జర్నలిస్టుల ఇంటిస్థలాలు కేటాయింపు జరపాల్సిందిగా పాత్రికేయులు కోరగా సానుకూలంగా స్పందించారు. తాను 2009 ధర్మపురి నియోజకవర్గ పునర్విభజన నాటి నుండి మిమ్మల్ని చూస్తున్నానని తప్పకుండా న్యాయం చేస్తానని మంత్రి పాత్రికేయులకు హామీ ఇచ్చారు. అనుకూలమైన స్థలాన్ని గుర్తించి తనకు తెలపాల్సిందిగా అధికారులకు ఫోన్

2లో

### దివ్యాంగుల పెట్రోల్ బంక్

# సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**◆ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల, బొప్పాపూర్ లోని అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**◆డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 16 :** దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బై పాస్ రోడ్ లో ఉన్న డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ ను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న దివ్యాంగుల తో మాట్లాడి, వారికి ఎదురవుతున్న సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మరింత ముందుకు తీసుకొని వెళ్లడానికి టర్నోవర్ పెంచడానికి అన్ని ప్రభుత్వ వాహనాలను ఇక్కడే డీజిల్ పెట్రోల్ పోయించుకోవాలని అందరికీ సూచించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ను ఆదేశించారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు, వ్యక్తిగత వాహనాలు ఇక్కడ లభించే నాణ్యమైన,డీజిల్ పెట్రోల్ని తీసుకొని దివ్యాంగులకు ఆర్థిక పునరావాసంలో అందరూ

2లో

# ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలి

**◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 16 :** ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులను జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు మరియు ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.

## నరసింహస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 16 :** ధర్మపురి లక్ష్మీ నర్సింహా స్వామిని శనివారం నిజామాబాద్ అర్బన్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్త బిగాల, ఆయన సోదరుడు బిఆర ఎస్ ఎన్ఆర్ఐ ప్రతినిధి మహేష్ గుప్త బిగాల దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను ఆలయ వేద పండితుల ఆశీర్వచనం గావించి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ వో శ్రీనివాస్, చైర్మన్ జక్కుల రవీందర్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, మాజీ ధర్మకర్త పల్లెర్ల సురేందర్, గందే రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 16 :** తిమ్మాపూర్ మండలం వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. రామకృష్ణ కాలనీలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు గోపికమ్మల వేషధారణలతో ఆనందంగా గడిపారు. ఉట్టి కొట్టి చిన్నారులు సంబరపడ్డారు. మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణునికి పూజలు చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం మహిళా సంఘం సభ్యురాలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆలయంలో వెలిచాల దంపతుల ప్రత్యేక పూజలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 16 :** కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలో ఉన్న దుర్గ భవానీ అమ్మ వారి ఆలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు.. రేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శివ లింగానికి అభిషేకం చేయించారు. రాజేందర్ రావు.. రేఖ దంపతుల పేర్లు.. గోత్ర నామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్ష కిరణ్ మై మల్లేశం, మూల రవీందర్ రెడ్డి, ఆకుల ఉదయ్, బట్టు వరప్రసాద్, గుమ్మడి రాజకుమార్, కొలగాని అనిల్,గండి శ్యామ్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**చేయాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఆర్డిఓ మధుసూదన్ ధర్మపురి తహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్ ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంగ్ నర్సింహారెడ్డి ఎంపీడీవో పత్తి రవీందర్ ఎస్సై ఉదయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాసరావు తదితరులున్నారు.

### మూడు రంగుల జెండా సాక్షిగా...

# సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారు

**-వాస్తవాలు చూపించాలనే నేను గాయత్రి పంపు హౌస్ కు వచ్చా**

**-మాజీ ఎం.పీ. శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 16 :** పంద్రాగస్టు రోజున, మూడు రంగుల జెండా సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని బీ.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎం.పీ. శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.శనివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గాయత్రి పంపు హౌస్ ను వినోద్ కుమార్ సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన గాయత్రి పంపు హౌస్ జల కళతో నిండుగా ఉండటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూపించాలనే హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చినట్లు వినోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన లక్ష కోట్ల విలువైన పలు ప్రాజెక్టులన్నీ గోదావరిలో కొట్టుకుని పోయాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్దం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు.కాళేశ్వరంపై గోబెల్ ప్రచారం ఆపాలని, అబద్దాలు ఒకటికి వందసార్లు మాట్లాడితే అది నిజం అవదన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించాలని వినోద్ కుమార్ సూచించారు.కాళేశ్వరం ప్రధాన ప్రాజెక్టు భేషుగ్గా ఉంది... కేవలం మేడిగడ్డలో మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి. రూ. 80 వేల కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగడం వల్ల దాదాపు రూ. 300 కోట్లకు మించి నష్టం జరగలేదు. ఆ పిల్లర్లను రిపేర్ చేస్తే సరిపోతుంది. కానీ 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపేర్స్ చేయించకుండా ఏం చేస్తున్నట్లు అని వినోద్ కుమార్ సూటిగా ప్రశ్నించారు.వర్షాలతో కాళేశ్వరం ప్రధాన ప్రాజెక్టు కింద ఉన్న మిడ్ మానేరు, లోయర్ మానేరు, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టులకు నిలు నింపుతే నిండుగా జల కళతో ఉంటాయి.. చూడండి అని వినోద్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు.వాస్తవాలు చూపించాలనే నేను గాయత్రి పంపు హౌస్ కు వచ్చానని, రాజకీయాలు చేసుకుందాం, విమర్శలు గుప్పించుకుందాం. కానీ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంత పచ్చి అబద్దాలు ఆడటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం తగదు అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.కాళేశ్వరం కింద ఉన్న ప్రాజెక్టులు వర్షానికి నిండితే మీ ప్రభుత్వమే, మీ ఇంజనీర్లే గత మూడు రోజులుగా కష్టపడి ఈ ప్రాజెక్టు నీటిని మిడ్ మానేరు, లోయర్ మానేరు ప్రాజెక్టులలో నింపుతున్నారని, వచ్చే వర్షా కాలం, యాసంగిలో ఈ నీళ్ళే పంటలకు కీలకం అవుతాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కాళేశ్వరం కింద ఉన్న ప్రాజెక్టులలో ఉన్న నీళ్ల వల్లే పంటలు భారీగా పండాయని, ఈ వాస్తవం సీఎం మర్చిపోయి కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటలు పండాయని చెప్పడం సరి కాదని వినోద్ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ గారు, మాజీ శాసన మండలి సభ్యులు నారదాసు లక్ష్మణరావు గారు, పీఏసీఎస్ చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు గారు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అప్పు తిరిగి చెల్లించకపోవడంతో..

# యువకుడి ఆత్మహత్య





**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, ఆగస్టు 16 :** అవసరానికి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్న ఓ వ్యక్తి తిరిగి ఇవ్వకపోవడంతో మనస్థాపం చెందిన యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హుజురాబాద్ లో విషాదం నింపింది. పోలీసుల కథనం ప్రకారం హుజురాబాద్ పట్టణానికి చెందిన యువకుడు పంజాల కృష్ణ (34) వద్ద వనం హరీష్ అనే యువకుడు రూ. 25 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. మూడేళ్ళుగా కృష్ణ డబ్బులు తిరిగి చెల్లించాలని అడుగుతున్నా హరీష్ చెల్లించడం లేదు. దీనికి తోడు కృష్ణతో గొడవపడి తిట్టి పిల్లలు లేని నీకు డబ్బు ఎందుకు? మందు తాగి చావు" అని దూషించాడు. హరీష్ మాటలకు కలత చెందిన కృష్ణ హుజురాబాద్ ప్రభుత్వ హై స్కూల్ గ్రౌండ్ లో ఈ నెల మూడో తేదీన రాత్రి 9:30 గంటలకు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. దీన్ని గుర్తించిన స్థానికులు కృష్ణను మొదట స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి, తదనంతరం జమ్మికుంటలో మమత హాస్పిటల్ కు అక్కడి నుంచి హనుమకొండలోని ఆదిత్య హాస్పిటల్ కు తరలించారు. కానీ పరిస్థితి విషమించడంతో... హైదరాబాద్ లోని నిమ్స్ కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడు పంజాల కృష్ణ భార్య పంజాల తిరుమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనం హరీష్ పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**మొదటి పేజీ తరువాయి...**భాగస్వాములు అవ్వాలని పిలుపు ఇచ్చారు. అలాగే ఇక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి వ్యాపార దృక్పథంతో మరింత ముందుకు వెళ్లడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

**అంగన్వాడీ కేంద్రం తనిఖీ.**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం గురించి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.. లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేస్తా

**మొదటి పేజీ తరువాయి...**ద్వారా సూచించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు స్తంభంకాడి అశోక్,కోరుట్ల శ్రీరాములు, స్తంభంకాడి శ్రీనివాస్, రేణికుంట రమేష్,ఉత్తెం పెద్దన్న,ఆర్తి శ్రీకాంత్,రంగు శ్రీనివాస్, కొంక సుధీర్,కాశెట్టి రాంబాబు,చీర్ల రమేష్,కళ్యాడపు కుసుమ పాల్గొన్నారు.

# వరద పాట్లు...జలమయమైన రహదారులు

**-పక్కీర్ కొండాపూర్ గ్రామానికి నిలిచిన రాకపోకలు**
**-తెల్లవారు జామునుండి మండలంలో వర్షం**
**-అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ ,తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా, యమా పూర్ ,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపుర్,మూలరాంపూర్, ఎర్దండి, కేశపూర్,కోజన్ కొత్తూరు, కోమటి కొండాపూర్,వర్షకొండ,డబ్బా, ఎర్రపుర్, అమ్మక పెట్,ఇబ్రహీంపట్నం గ్రామలలో శనివారం తెల్లవారుజామునుండి వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుంది. వర్షం కారణంగా రహదారులు జలమయ మయ్యాయి.పలు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి.రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి వర్షాభావ పరిస్థితుల దృశ్య ఇళ్లకే పరిమితం కావాలని సమాచారాన్ని అందజేసి ఆప్రమత్తం చేశారు.ఫకిర్ కొండాపూర్ – యామాపూర్ గ్రామాల మధ్య ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణం దశలో ఉండగా తాత్కాలిక రహదారి జలమయం కావడంతో రాకపోకలు నిలిచాయి.గ్రామస్తులు మల్లపూర్ మండలం నడికుట నుండి ప్రయాణాలు కోనసాగిస్తున్నారు. అప్రోచ్ రహదారి జలమయమై నీటి ప్రవాహంలో కొట్టుకొని పోవడంతో ఇరు గ్రామాలకు రాకపోకలు నిలి చాయి.ఇబ్రహీంపట్నం-వర్షకోండ గ్రామల మధ్య ఉన్నలో లెవెల్ వంతెన పొంగిపొరలడంతో రాకపోకలు నిలవగా స్థానికుల సహాయంతో ఆయా గ్రామాల ప్రజలు గమ్యాలను చేరారు.గోదవరి నదీతీరం కోమటికోండాపుర్, ఎర్దండి గోదావరి నది తీర ప్రాంతాలను పలు శాఖల అదికారులు పరిశీలించి ఉన్నతా ధికారులకు సమాచారం అందజేశారు .ప్రజలు అప్రమత్తం గా ఉండి అవసరం అయితే తప్ప బయటకు రావద్దని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-టిపిసిసి డెలిగేడ్ కల్వకుంట్ల సుజిత్ రావు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఆగస్ట్ 16 :** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు కోరారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. 2రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని,పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల ప్రజలు వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్‌ఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు ప్రభుత్వం సంబంధిత కార్యాలయాలలో అధికారులను అప్రమత్తం చేసిందని ఏదైనా అత్యవసరం అయితే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## భారీ వర్షాల దృష్ట్యా
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 16 :** ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల కడెం ప్రాజెక్టు నుండి 12 గేట్లు ఎత్తి వరద నీటిని గోదావరి నదిలోకి విడుదల చేసిన సందర్భంగా తీరా ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి సూచించారు.భారీ వర్షాల సూచన కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల ను అప్రమత్తం చేస్తూ గోదావరి తీరా ప్రాంతాలు పట్టణంలో ని వివిధ ప్రదేశాలు ఎస్ఐ లు ఉదయ్ కుమార్, రవీందర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నది పరివాహక ప్రాంత మండలాలైన ధర్మపురి మరియు వెల్గటూర్ మండల ప్రజలు ఉదయం నుంచి భారీగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలరని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందువల్ల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో గోదావరి నదిలోకి స్నానమాచరించడానికి గాని, పశువులను మేపడానికి గాని, చేపలు పట్టడానికి గాని వెళ్లకూడదని హెచ్చరించారు. ప్రజలకు ఎవరికైనా ఎలాంటి సమయంలోనైనా డయల్ 100 కి ఫోన్ చేయలని తెలిపారు.

## గోదావరి తీర ప్రాంత
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**చురకలు విలేకరి, రాయికల్, ఆగష్టు 16 :** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కు గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహసిల్దార్ ఉదయ్ కుమార్ అన్నారు.శనివారం రాయికల్ మండలంలోని బోర్నపల్లి, జగన్నాథ్ పూర్,నాయకపు గూడెం గోదావరి తీర ప్రాంతాలను పరిశీలించి ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేశారు.గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోదావరి నది లో కి ఎస్సారెస్పీ ,కడెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినప్పుడు పోలీస్, రెవెన్యూ శాఖ తరుపున ఎల్లపుడు అప్రమత్తంగా ఉంటూ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామస్థులకు భరోసా కల్పించారు.చేపల వేట కోసం గోదావరిలోకి వెళ్లరాదని,వ్యవసాయ పనుల కోసం వెళ్లేవారు ముందస్తు సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు పద్మయ్య, దేవదాస్,నాయకులు పాదం రాజు, గ్రామస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్**



**జగిత్యాల :** ప్రజా సమస్యలపై ఉద్యమి స్తామని 2వసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం కీచులాటపల్లి గ్రామానికి చెందిన భూమేశ్వర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎ ఐ ఎస్ ఎస్ ఉద్యమంలో పనిచేసి 2 సార్లు ఎ ఐ ఎస్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.అలాగే విద్యార్థి సంఘం నుండి ఎ ఐ వై ఎస్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడి గా 2 సార్లు పనిచేశారు.ఉమ్మడి జిల్లాలో విద్యార్థి సంఘం లో పనిచేసి విద్యార్థుల సమస్యలపై,యువజన సంఘం లో యువకుల హక్కుల కోసం ఉద్యమించారు. అలాగే ఎ ఐ టి యు సి జిల్లా నాయకునిగా కార్మికుల పక్షాన ఆనేక ఉద్యమాలు నిర్వహించారు. కార్మికులకు అండగా నిలిచి వారికి మనో ధైర్యాన్ని కల్పించడం, దానితోపాటే నూతన జిల్లాలు ఏర్పాటు చేయడం మూలంగా సొంత జగిత్యాల జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తు పార్టీలో జిల్లా సహాయ కార్యదర్శి గా 2 వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బడుగు బలహీన వర్గాల ప్రజలు కోసం ఉద్యమిస్తామని నా పైనా నమ్మిక వుంచి 2 వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టి నాయకులకు భూమేశ్వర్ ధన్యవాదాలు తెలిపారు. నా ఎన్నిక కోసం కృచిచేసిన పార్టీ అగ్రనాయకత్వం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులుమాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేని శంకర్ లకు పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.2.50 లక్షల ఎల్ఓసిని అందించిన మంత్రి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 16 :** అనారోగ్యంతో బాధపడుతూ చికత్సకై ఆసుపత్రిలో చేరిన బాధితుడికి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అండగా నిలిచారు.జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన డొంగరి అభిలాష్ చికిత్సకై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరాడు.ఈ క్రమంలో వైద్య ఖర్చుల నిమిత్తం భాదితుడికి ఆర్థికభారం తలెత్తకుండా రూ.2.50 లక్షల ముందస్తు చెక్కును మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.నాయకులు వేముల రాజేష్,రంగు అశోక్ లు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగష్టు 16 :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని బిఆర్ఎస్ నాయకులు అధికారులను కోరారు. శనివారం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మెట్పల్లి పట్టణంలోని పలు వార్డులను నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా అంగడి బజార్ ప్రాంతంలో విద్యుత్ స్తంభం కింద పడగా విద్యుత్ శాఖ ఏఈ అమరేదంర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని, మెట్పల్లి పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు బోయిని పెల్లి చంద్రశేఖర్రావు, నాయకులు ఆకుల ప్రవీన్, మొరపు తేజ, ఏనుగందుల శ్రీనివాస్, ఓజ్జల శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో ముస్లిం అధికారులకు లాండ్ ఆర్డర్ పోస్టింగ్లు ఇవ్వండి

**-తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు, 16 :** గత టిఆర్ఎస్ ప్రభుత్వములో ఏదైనా శాఖలో బదిలీలు కావాలని ఉద్యోగులు కోరుకుంటే ఆ నియోజకవర్గానికి సంబంధించిన మంత్రి లేక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వారు లేక ఇచ్చినట్టయితే ఆ అధికారి కోరుకున్న ప్రాంతానికి బదిలీ అవ్వడం జరిగేది కానీ ఆ ప్రభుత్వంలో కూడా పోలీస్ శాఖలో ముస్లిం ఏసిపి సీఐ మరియు ఎస్సైలు బదిలీలు కావాలని అప్పుడు అధికారులకు కోరుతే మీ నియోజకవర్గం ఎమ్మెల్యే లేక మంత్రి లేక ఎమ్మెల్సీ లేఖ తీసుకొని వస్తానే బదిలీ అవుతాయని చెప్పేవారు నీతి నిజాయితీతో పని చేసిన అధికారికి కోరుకున్న ప్రాంతానికి ఆ ప్రాంతంలో బదిలీలు చేయకపోయేది పలుకుబడి పర్పతి ఎవరైనా నాయకుడు చెప్పిన అధికారికి ఆ మంత్రి ఎమ్మెల్యే లేక ఎమ్మెల్సీ లేఖ ఇస్తానే ఆ ఉద్యోగి ఇది బదిలీ అయ్యేది అప్పుడు పది సంవత్సరాలు పోలీస్ శాఖలో ముస్లిం ఎసిపి సీఐ ఎస్ఐ ఎక్కడ కూడా లాండ్ ఆర్డర్లో చేయలేదు వారికి అవకాశం కూడా వారు ఇచ్చేవారు కాదు అందుకే అప్పటినుండి పోలీస్ శాఖలో పని చేస్తున్న ఏసిపి సీఐ ఎస్ఐలు ఇప్పటికీ స్పెషల్ బ్రాంచ్ ఇటలీజన్స్ ట్రాఫిక్ సిఐడి డిసిఆర్బిసిసిఆర్ బి పోలీస్ కంట్రోల్ రూమ్ ఐటీ సెల్ ఈ విభాగాలలో తెలంగాణ రాష్ట్ర అంతట ముస్లిం పోలీస్ శాఖలో ఏసీపీలు సిఐలు ఎస్సైలు పనిచేసేవారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లింలకు నాలుగు శాతం విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిన ప్రకారమైన ఇప్పటికైనా ఒక జిల్లాలో జిల్లా కేంద్రంలో ఒక పోలీస్ స్టేషన్ రూరల్ లో మూడు పోలీస్స్టేషన్లో ముస్లిం ఎసిపి సీఐ ఎస్ఐలకు నియమించినట్టయితే అందరికీ సమానంగా సహాయం చేసిన వారు అవుతారు ఇప్పటికీ అయినా మన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు లతోపాటు క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకొని గతంలో ముస్లిం ఎసిపిలు సిఐలు ఎస్సైలు పనిచేసిన వారికి ఇప్పటికైనా మన ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లలో ఏసీపీ లకు సీఐలకు ఎస్ఐలకు అవకాశాలు కల్పించాలని తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అడిషనల్ డీజీపీ ఐజి డిఐజీలకు సిపి మరియు పోలీస్ సుప్రెం టెంట్లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు చాలామంది పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఏసీపీలు సిఐలు ఎస్సైలు కొన్ని సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో పనిచేస్తూ వారు ఈ శాఖలో పని చేస్తున్నవారు బయటికి లాండ్ ఆర్డర్ చేద్దామని ఈ యొక్క అధికారులను ప్రయత్నం చేసిన కూడా వారికి ఈ యొక్క లాండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పోస్టింగ్ దొరకక మానసికంగా కుమిలిపోతున్నారు తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు దాదాపు పోలీస్ శాఖలో లాండ్ ఆర్డర్ చేసిన అధికారులకు మళ్లీ వారికి అదే లాండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో తప్ప వేరే వివిధ పోలీస్ శాఖలో చాలా తక్కువ మంది పనిచేస్తున్నారు పరపతి పలుకుబడి ఉన్న వ్యక్తులకు వారికి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో పోస్టింగ్ దొరకటం జరుగుతుంది తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఏసిపి సీఐ ఎస్ఐ లకు లాండ్ ఆర్డర్ పోస్టింగ్ ఇవ్వడానికి కొంతమంది అధికారులు ప్రయత్నం చేసిన కూడా రాజకీయ నాయకుల ఒత్తిడి కు వారు కూడా ఏం చేయలేని పరిస్థితుల్లో రాష్ట్రస్థాయి పోలీస్ అధికారులు కూడా ఇబ్బంది పడుతున్నారు కావున ఎన్నికల సందర్భంగా ముస్లింలకు సంబంధించిన ఓట్లు కావాలి రాజకీయ నాయకులు గద్దెక్కిన తర్వాత ముస్లింలకు ఏదైనా పనులకు వెళితే వారిని చూద్దాం ఆలోచిద్దాం మళ్లీ రండి చూద్దామని చెప్పి ఎవరైనా పోలీస్ అధికారులు రాజకీయ నాయకులకు వద్దకు వెళ్లి లేఖలు కావాలని అడుగుతే ఆ ముస్లిం పోలీస్ అధికారికి రాజకీయ నాయకులు వెనుకకు పంపిస్తున్నారు దాని వలన పోలీస్ శాఖలు పనిచేస్తున్న చాలామంది ఎస్ఐ సిఐ మరియు ఏసీపీలు మానసికంగా కుమ్ములిపోతున్నారు కనుక పోలీస్ శాఖలో పనిచేస్తున్న ముస్లిం ఎస్ఐ సీఐ ఏసిపి లకు లాండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో పోస్టింగులు ఇవ్వడానికి మంత్రులు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు ముందుకు రావాలని నీతి నిజాయితీతో పని చేస్తున్న ఎస్ఐ సీఐఏసిపి ముస్లిం అధికారులకు పోస్టింగ్ చేయడానికి కృషి చేయాలని తెలంగాణ ముస్లింస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావులకు జిల్లాల మంత్రులకు శాసనసభ్యులకు ఎమ్మెల్సీ లతోపాటు డీజీపీ అడిషనల్ డీజీపీ ఐ జిడిఐజిసి పి సుప్రీం టెంట్ ఆఫ్ పోలీస్ జిల్లా అధికారులకు అందరికీ మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

## పిఏసిఎస్ చైర్మన్‌కు పరామర్శ



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 16 :** కొడిమ్యాల మండలం నాచుపెల్లి గ్రామంలో ఈ నెల 7న జరిగిన కాంగ్రెస్ నాయకుడు, పిఏసిఎస్ చైర్మన్ మెన్నేని రాజా నర్సింగరావు తల్లి హత్యకు గురై మరణించగా, వారి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూల మాలవేసి నివాళుర్పించారు. అనంతరం హత్య జరిగిన తీరుపై ఆరా తీశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోల్కొండ రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముమ్మడి స్వామి, అంతడుపుల జలంధర్, చిర్ర చింటూ, గోవికారి గౌతమ్, తదితరులున్నారు.

## నేలకొరిగిన వేప వృక్షం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 16 :** జగిత్యాల పట్టణంలోని 42వ వార్డులో భారీ వేప వృక్షం భారీ వర్షానికి రోడ్డుపై పడగా, వాహన దారులు, వార్డు ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది.దీంతో ఈ విషయాన్ని మైనార్టీ నాయకులు సుల్తానోద్దీన్ అహ్మద్ జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన మున్సిపల్ యంత్రాంగం నేలకొరిగిన వేప చెట్టు కొమ్మలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు చేపట్టారు.తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన కమిషనర్ స్పందనకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ యువకుడి మృతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 16 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట కు చెందిన అంగడి రాజు 26 సం, అనునతడు భార్యతో జరిగిన గొడవల కారణంగా మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో గురు వారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎండపల్లి శివారులో పురుగుల మందు సేవించిగా చికిత్సకోసం కరీంనగర్ ఆసుప త్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు. మృతు ని తండ్రి అంగడి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో వీరా,నాని యూత్ ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈవేడుకల్లో పిల్లలతో వేయించిన చిన్ని కృష్ణుడు, గోపెమ్మల వేషాధారణలు పలువురినిఆకట్టుకున్నాయి. వేషాధారణలతో అలరించిన చిన్నారులకు వీరా నాని యూత్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందజేత

**-ధర్మపురి మండల తహసిల్దార్ ఏరుకొండ శ్రీనివాస్**

**చురకలు విలేఖరి,ధర్మపురి, ఆగస్టు 16 :** భారీ వర్షాల నేపథ్యంలో ధర్మపురి మున్సిపల్ పరిధిలోని బోయవాడకు చెందిన బాధితులకు ప్రకృతి విపత్తుల క్రింద తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, వాతావరణ శాఖ సూచన మేరకు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రజా రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. వాగులు, నది, కాజ్ వే ల వద్ద ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది. పోలీస్, పంచాయతీ శాఖల సమన్వయంతో రక్షణ, పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము. ధర్మపురి మున్సిపల్ పరిధిలోని బోయవాడకు చెందిన సాయిని అనసూర్యకు సంబంధించిన ఇల్లు కూలిపోవడంతో ప్రకృతి విపత్తుల క్రింద 16 వేల 500 రూపాయల ( 16500/-) తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**-శ్రీకృష్ణుని, గోపికమ్మ వేషధారణలో చిన్నారులు**



**చురకల విలేఖరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్, తిమ్మాపూర్ ,తిమ్మాపూర్ తండా, యమాపూర్ ,పకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికొండాపూర్, వర్షకొండ,డబ్బ ,అమ్మకపేట్,ఎర్రపుర్, ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామాల్లో శనివారం శ్రీ కృష్ణా జన్మ ష్టమి సందర్భంగా అలాయలలో ప్రత్యేక పుజలు నిర్వహించారు.శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరిం చుకుని మహిళలు తమ చిన్నారులను కన్నయ్య, రాధా గోపికల వేషధారణలతో తయారు చేసి వేడుకలు నిర్వహించారు.పలుచోట్ల ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వేడుక జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా మ్యాదరి అశోక్



చురకలు విలేకరి,జగిత్యాల,ఆగస్టు 16 : జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన మ్యాదరి అశోక్ జగిత్యాల బీజేపీ జిల్లా ఉపా ధ్యక్షుడిగా నియమితులయ్యారు. గతంలో అశోక్ సతీమణి మ్యాదరి వనిత జగిత్యాల అర్బన్ మండల ఎంపీపీగా పనిచేసారు. రెండేళ్ల క్రితం అశోక్ తన అనుచరులతో కలిసి బీజేపీ పార్టీలో చేరి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తూ పార్టీకి విధేయుడిగా ఉంటూ వస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన బీజేపీ అధిష్టానం ఆయనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకం తో జిల్లా పదవిలో నియమించి తన ఎన్నికకు సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావులకు మ్యాదరి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ ఎన్నిక పట్ల ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఆగస్టు 16 :** శ్రీకృష్ణ జన్మాష్టమి పునస్కరించుకుని మెట్ పల్లి పట్టణంలోని శ్రీ మురళీకృష్ణ దేవాలయంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, నగర సంకీర్తన,పల్లకి సేవ,ఉట్టి కొట్టడం,ఈ సంవత్సరం విశేషా లక్ష పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మైలారపు లింబాద్రి, కార్యవర్గ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కడం గర్వకారణం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** మంథని శ్రీధర్ బాబు కు అరుదైన గౌరవం దక్కడం మంథని ప్రజల కు గర్వకారణమని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోటి గార్ కిషన్ జి పేర్కొన్నారు.ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025' జాబితాలో మన మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఏడవ స్థానంలో నిల్వడం మన మంథని నియోజకవర్గ ప్రజలకు గర్వ కారణమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ అన్నారు.తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహామిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించాగా శ్రీధర్ బాబుకు చోటు దక్కడం అభినందనీయం అన్నారు.రాష్ట్ర పురోభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తు మన మంథని ఖ్యాతిని దశదిశలా చాటుతున్న మంత్రికి మనమంత అండగా నిల్వడంతోనే అది సాధ్య మయిందన్నారు.మంథని పై ప్రత్యేక దృష్టిసారించి విద్యారంగాన్ని, వైద్య రంగాన్ని,రవాణా రంగాన్ని ముందుకు తీసుకెళ్తున శ్రీధర బాబు కు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మంథని ప్రభుత్వ ధవాఖాన అభివృద్ధికి నిధులు 25 లక్షలు మంజూరీ చేసి అన్ని విభాగాల అభివృద్ధికి సహకరించినందుకు,ప్రజల ఆరోగ్యానికి బరోసా కల్పించుటకు కృషి చేస్తున్నందుకు, ఏడు కోట్ల నిధులతో గోదాముల నిర్మించుట, సోలార్ ప్లాంట్ నిర్మించుటకు ఐదు కోట్ల నిధులు శంకుస్థాపన చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో మరిన్నిఅభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని మంథని నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతారని విశ్వసిస్తూన్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జి అన్నారు.

# నేత్రదానం ఇద్దరికి కంటి కంటి చూపు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 16 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం, కన్నాల బొడగుట్టపల్లి, కి చెందిన కీ.శే.భూతగడ్డల పోషమల్లు గుండెపోటుతో చనిపోగా వారి కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ సభ్యులు అయిన దేవి లక్ష్మీ నర్సయ్య, నేత్రదానంపై అవగాహన కల్పించగా పాలకుర్తి మండల అధ్యక్షులు భీమనపల్లి పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో,ఎల్‌విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. మృతి చెందిన బాధలో ఉండి కూడా ఇద్దరు అంధులకు చూపును ఇవ్వవచ్చనే పెద్ద మనసుతో ముందుకు వచ్చిన భార్య లక్ష్మీ, కొడుకులు- కోడండ్లు: సంతోష్- స్వరూప, సునీల్- అనూష, కూతుర్లు-అల్లుడ్లు: మల్లీశ్వరి , మమత - రమేష్‌లను మరియు సహకరించిన బూతగడ్డల లక్ష్మీనారాయణ, పుప్పల దాయనందం, రాణవేణి లక్ష్మణ్ , బూతగడ్డల కుమార్, బూతగడ్డల రాయమల్లు, బూతగడ్డల శ్రీకాంత్, బూతగడ్డల శంకర్ లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ, కార్యదర్శి మెరుగు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, చింతకింది కనకయ్య, బొడ్డుపెల్లి లక్ష్మన్, మేన మహేందర్ అభినందనలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# ఇసుక పర్మిట్ ఏమో పెద్దపల్లి టూ కామారెడ్డి

**-గంభీరావుపేటకు ఇసుక లారీని మళ్లించడంతో అదుపులోకి తీసుకున్న పోలీసులు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 16 :** పెద్దపల్లి టూ కామారెడ్డి ప్రభుత్వ పర్మిట్ కలిగిన 35 టన్నుల ఇసుక లారీ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి మళ్ళించడంతో గంభీరావుపేట పోలీసులు శుక్రవారం రాత్రి టీఎస్ 02 యుఇ 1203 నెంబర్‌గల అట్టి లారీని డ్రైవర్‌తో పాటు అదుపులోకి తీసుకున్నారు.ప్రభుత్వ అనుమతి పత్రాలు ఉన్నప్పటికీ ఇసుకలారీని గంభీరావుపేట మండల కేంద్రానికి తరలించడం ఏమిటనిఆ కోణంలో పోలీసులు విచారిస్తున్నారు,అంతేకాకుండా మైనింగ్ అధికారులు ఇసుక లారీ విషయం ఏమిటో తేల్చాలని మైనింగ్ అధికారులకు పోలీసులు ఇన్ఫర్మేషన్ చేసినట్టు తెలుస్తుంది.లారీని ఇక్కడకు ఎందుకు మళ్ళించారనే విషయాన్ని మైనింగ్ అధికారులు తేల్చనున్నారు.

# రజక సంఘం నూతన నియామకం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** కమాన్ పూర్ గ్రామ రజక సంఘాన్ని శనివారం రోజున మండల కేంద్రం లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు జంగపల్లి కనుకయ్య. అధ్యక్షులు :జంగపల్లి వెంకటేశం ఉపాధ్యక్షులుగా : జంగపల్లిఎల్లయ్య కోశాధికారి :జంగపల్లి రవి చిన్న కార్యవర్గ సభ్యులు :బొడ్డుపల్లి సదయ్య జంగపల్లి నాగరాజు నల్లూరి శంకర్ తోటపల్లి కొమురయ్యజంగపల్లి నాగరాజు జంగపల్లి శ్రీనివాస్ జంగపల్లి శంకర్ తదితరులు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు మరియు యూత్ సభ్యులు అందరు పాల్గొన్నారు.

# సుభాష్ యూత్ నూతన నియామకం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** కమాన్ పూర్ గ్రామ సుభాష్ యూత్ కమిటీని శనివారం మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా మల్యాల రామచంద్రన్ గౌడ్,అధ్యక్షునిగా రేవల్లిశివ,ఉపాధ్యక్షుడిగా దొంకెన విజయ్,ప్రధాన కార్యదర్శులుగా పొన్నం రమేష్,కంజుల రాజ్ కుమార్, కోశాధికారిగా గజల్ శ్రీకాంత్,సహాయ కార్యదర్శిలుగా ఎండి అష్రఫ్ ,బొంగుని శివ, ప్రధాన సలహాదారులుగా గట్టు సతీష్ గౌడ్ రేవెల్లి శంకర్, అలాగే సభ్యులుగా గట్టు ఆకాష్ నల్లవెల్లి ఈశ్వర్ పొన్నం సిద్ధార్థ తదితరులు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వీరికి సుభాష్ యూత్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్‌గా సుధాకర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎంపికయ్యారు. ఆయనను 15 ఆగస్టు రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ గ్రామంలోఈ ఆయనకు వైఎస్ఆర్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కా సింగ్ అందజేశారు. ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్న సందర్భంగా సిబ్బంది తిక్క రమేష్, జాలిగాం రమేష్,రూప,నసీమా,వంశీ,బాబురావు, హేమచందర్, వర్షం వ్యక్తం చేశారు.

## వరుస మరణాలు...

## విషాదంలో కుటుంబాలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 16 :** ఇటీవల హుజురాబాద్ ప్రాంతంలో జరుగుతున్న మరణాలు వారి కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి. పట్టణానికి చెందిన పాత్రికేయుడు గత నెలలో ఆడెపు మహేందర్ మృతి చెందాడు. అలాగే ఇటీవల పట్టణానికి చెందిన అలుగువెల్లి జవహర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందాడు. అలాగే రాయికల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు గుర్రాల మాధవరెడ్డి గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన కుటుంబంలో విషాదం నెలకొంది. రెండు రోజుల క్రితం చెల్పూర్ గ్రామంలో విశ్రాంత ఉపాధ్యాయుడు ఎర్ర సత్యనారాయణ రాజు మృతి చెందారు. తాజాగా.. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు,ఎంఈఓ పెద్దపాటి చంద్రమౌళి తాజాగా శుక్ర వారం మృతి చెందారు. వరుసగా జరుగుతున్న మరణాలు ఆ కుటుంబాల్లో, బంధు మిత్రుల్లోనూ విషాదాన్ని నింపుతున్నాయి.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** ఎన్‌పిడిసిఎల్‌లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను ఎన్పిడిసిఎల్ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ ప్రశాంత్ పత్రాలను అందించారు.విధినిర్వహణలో కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామ పడాల కుమార్ కు అలాగే కమాన్ పూర్ మండల స్పాట్ బిల్లింగ్ ముస్తఫా కు ప్రశంసా పత్రాలను అందజేశారు.విధి నిర్వహణలో చురుకుదాంతోపాటు సమయానుకూలంగా పనిచేయడంతో వారిని సంస్థ ద్వారా గుర్తించి ప్రశంసా పత్రాలను అందజేసి గంగాధర్ అభినందించారు.కమాన్ పూర్ సెక్షన్ పరిధిలోని ఏఇ ఎన్.అశోక్. . సబ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ సీనియర్ లైన్స్పెక్టర్ వి అశోక్ అలాగే లైన్ ఇన్స్పెక్టర్లు. ఓ.సత్యనారాయణ రావు. మరియు ఎస్ క్రిష్ణ అలాగే లైన్మెన్లు కలవేని ఓదెలు. బంగారు నాగరాజు మరియు దురుముట్ల శ్రీధర్. ఏ ఎల్ ఎం లు. మహంకాళి శ్రీనివాస్ గోస్కుల చంద్రమౌళి మరియు జలపతి అన్ మెన్ కార్మికులు సంతోష్.సునీల్. తిరుపతి.మరియు సంతు(133). తదితరులు అభినందనలు తెలిపినారు.



# తన మరణాంతరం దేహాన్ని మెడికల్ కళాశాలకు దానంగా ఇవ్వాలి

**-అవయవ దానానికి ముందుకు వచ్చిన పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగష్టు 16 :** మండల కేంద్రానికి చెందిన దుంపెన రమేష్ తన మరణాంతరం తన దేహాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మెడికల్ కళాశాలకు దానంగా ఇవ్వాలని భావించాడు.తన శరీరంలోని ఆర్గాన్స్ దానం చేయాలని ,మెడికల్ విద్యార్థుల వైద్య విద్యకు తన దేహం ఉపయోగపడాలని వినూత్నంగా ఆలోచించిన పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ ఈ మేరకు తన అంగీకార పత్రాన్ని సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కు వ్రాసి ఇచ్చి ఆదర్శంగా నిలిచారు.తన జీవితానికి ,జన్మకు ఒక సార్థకత లభించాలని తలచిన రమేష్ మరణించిన వారి మృత దేహాన్ని దహనం చేయడం,ఖననం చేయడం ద్వారా ఎలాంటి ఉపయోగం ఉండదని,అదే మృతదేహాన్ని మెడికల్ కళాశాలలకు అందించడం తో మరణించిన వారి ఆర్గాన్స్ ఇతరులకు పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుందని, మరణించినా కొందరి లో జీవించే ఉండవచ్చని తెలుపుతూ తన మరణాంతరం తన ఆర్గాన్స్ డొనేట్ చేసి శరీరాన్ని వైద్య విద్యార్థుల ప్రాక్టికల్స్ కు ఉపయోగించాలని పేర్కొంటూ అంగీకార పత్రాన్ని అందించారు. దుంపెన రమేష్ వ్రాసి ఇచ్చిన అంగీకార పత్రాన్ని జిల్లా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కు పంపించనున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ తెలిపారు.

# ఎల్లారెడ్డిపేటలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

**-అధిక ధరలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక విక్రయం**

**-బుధవారం ఒక్క రోజు 61 ఇసుక కూపన్లు ఇచ్చిన మండల రెవిన్యూ అధికారులు**

**-లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానన్న ఎంఆర్ఓ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 16 :** ఎల్లారెడ్డిపేట మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఇసుక ట్రాక్టర్ యజమానులు రెవెన్యూ సిబ్బంది కూడా బేఖాతర్ చేస్తున్నారు.మండల రెవిన్యూ అధికారులు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమయిన ఇసుకను 15 వందల రూపాయలకు మాత్రమే లబ్ధిదారులకు అందించాలన్న కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోకుండా బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులకు 26 వందలకు ఇసుకను ట్రాక్టర్ యజమానులు విక్రయించారని ఆరోపించారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యి నెలలు గడుస్తున్న సకాలంలో ఇసుక లభించక నిర్మాణాల మందకొడిగా సాగుతుండగా ఇదే అదనుగా ఇసుక లో అందినకాడికి దోచుకుంటున్నారు ట్రాక్టర్ యజమానులు.ఇవేమీ తమకు తెలియనట్లు వ్యవహరిస్తున్నారు ఎల్లారెడ్డిపేట రెవిన్యూ కార్యాలయ ఉద్యోగులు.మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమయిన ఇసుక అందుబాటులో ఉందని లబ్ధిదారులకు 15 వందలకే ఇసుక అందించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపడతామని,అందుకు మండల రెవిన్యూ అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.అట్టి ఆదేశాలను మండల రెవిన్యూ అధికారులు పట్టించుకోలేదు.బుధవారం మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమయిన ఇసుక రవాణా చేయుటకు 61 ట్రాక్టర్ల కు ఇసుక కూపన్లు అందించామని మండల రెవిన్యూ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సంతోష్ తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు,కలెక్టర్ ఆదేశాల ప్రకారం 15 వందలకు అందించవలసిన ఇసుకను ట్రాక్టర్ యజమానులు26 వందలకు ట్రిప్ న లబ్ధిదారుల వద్ద దండుకున్నారని లబ్ధిదారులు విలేకరుల ఎదుట వాపోయారు.కలెక్టర్ నిర్ణయించిన ధర ప్రకారం కాకుండా అధికంగా ఇసుక రవాణా జరుగుతున్నా రెవిన్యూ అధికారులకు తెలియకుండా వుంటుందా అన్న అనుమానం తో ఇసుక కూపన్లు జారి చేసిన మండల రెవిన్యూ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌ను ఇసుక అధిక ధరల విక్రయంపై వివరణ కోరగా అతను ఎలాంటి వివరణ ఇవ్వకుండా ఫోన్ కట్ చేశారు.దీంతో మండల రెవిన్యూ కార్యాలయ ఉద్యోగి కి తెలిసే ఇసుకనుఅధిక ధరలకు విక్రయించి ఉంటారన్న అనుమానాలు తలెత్తాయి.ఆ తదుపరి ఎల్లారెడ్డిపేట రెవిన్యూ అధికారిని సుజాతను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కలెక్టర్ 15 వందలకే ఇసుక ను అందించాలి అని ఆదేశించినా బుధవారం 26 వందలకు లబ్ధిదారులకు ట్రాక్టర్ ఇసుకను అందించిన విషయం మీ దృష్టికి వచ్చిందా అని విలేకరులు వివరణ కోరగా తాను ఇంటింటికి వెళ్ళి ఇసుక రేట్లను తెలుసుకుంటానా అంటూనే అధిక ధరలకు ఇసుక విక్రయించిన దానిపై విచారణ చేస్తానని,లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తే ఇసుకను అధికంగా విక్రయించిన ట్రాక్టర్ యజమానులపై చర్యలు చేపడతామని ఎం అర్ ఓ సుజాత తెలిపారు.కాగా మండలంలో ఇసుక,మట్టి అక్రమ రవాణాపై, నిర్ణయించిన సమయం దాటినా ఇసుక రవాణా చేస్తున్నా,అనుమతులు లేకుండా ఇసుకను,మట్టిని తరలించే టిప్పర్ లను,ట్రాక్టర్లను పట్టుకుంటూ అక్రమార్కులపై చర్యలు తీసుకునే మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రావణ్ ను అట్టి విధులనుండి తప్పించారు.ఇసుక కూపన్ల విధులను కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌కు అధికారులు అప్పగించారు.బుధవారం ఇందిరమ్మ ఇళ్లకు అందించిన ఇసుకను అధిక ధరలకు విక్రయించడంలో అధికార పార్టీ నేతల ప్రమేయం వుందా, అధికారుల ప్రమేయ మా అన్నదితెలియక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఇందిరమ్మ ఇళ్లకు అందించే ఇసుక ధరల రెట్లు పెరిగాయని మండల రెవిన్యూ అధికారులు అంటున్నా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎలాంటి ఉత్తర్వులు వెలువడక ముందే ఎల్లారెడ్డి పేట మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు అందించవలసిన ఇసుక ధరలను ఎలా పెంచారన్న విమర్శలు వస్తున్నాయి.

# యువతి వివాహానికి ఆర్థిక సహాయం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 16 :** తిమ్మాపూర్ మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెం దిన రాగుల రాధ-రాజుఇద్దరు అమ్మా యిలు.పేద కుటుంబం,కూలీ పనులు చేస్తూ జీవనాధారం కొనసాగిం చేవారు. కాగా వీరి మొదటి కూతురు అఖిల వివాహానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాగుల పర్శరాములు గౌడ్, కర్నెబత్తుల మనోహర్ లు తెలుసుకొని వారితో పాటు మరికొంత మంది దాతల సహకారంతో ఈ రోజు ఆ కుటుంబా నికి 40,016 రూపాయలను అందజే శారు.ఈ కార్యక్రమం లో కర్ణబత్తుల మనోహర్,రాగుల నర్మద, మునీందర్, వెంకటేష్,నవధీప్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 16 :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈరోజు రాచర్ల గొల్లపల్లి శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు పెంజర దేవయ్య ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెంజర్ల దేవయ్య ప్రధాన కార్యదర్శి పొన్నవేని రాజు కోశాధికారి రాగం నాగరాజు సలహాదారులు శాగ శ్రీనివాస్ పెంజర్ల నారాయణ అలివేలు అంజయ్య మరియు యాదవ సంఘం సభ్యులు చెవుల మల్లయ్య జంపల్లి బాలయ్య అలివేలి సత్తయ్య రాగం దేవదాసు శాగ లక్ష్మణ్ శాగ మల్లేష్ యాదవ్ గార్లు పాల్గొన్నారు.

# సీనియర్ బేస్బాల్ పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ & పీజీ కళాశాల మైదానంలో ఈ నెల 10న జిల్లా బేస్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు కే రామ్ చరణ్ మీ సాయి గణేష్ హర్షిత్ లు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ నెల 16 నుంచి 18 వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులని అభినందించారు.

# శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 17 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల హనుమాన్ దేవాలయంలో శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు శ్రావణ మాసంలో శనివారం తెల్లవారుజాము నుండి ఆలయ అర్చకులు శివశాస్త్రి అనుపమ్ లు స్వామివారికి చందనం పెట్టి అలంకరణ చేశారు అనంతరం గ్రామంలో భజన బృందం పాటలు పాడుతూ వీధుల గుండా తిరిగి సంకీర్తనలు పాడుతూ స్వామివారి ఆలయానికి చేరుకోవడం జరిగింది ఓర్సు రాజేందర్ స్వామి వారికి 10 వేల రూపాయల విలువ గల మైక్ సిస్టం అందజేశారు భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేయగా మహిళలు మంగళహారతులతో స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లద్దునూరి హనుమాన్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య నాయకులు నిమ్మ నారాయణరెడ్డి సిరిపురం మహేందర్ నిమ్మ సుధాకర్ రెడ్డి బొమ్మిడి రాజలింగం.మోతే కిషన్ రెడ్డి.నిమ్మ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నపేటలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కుల పంపిణి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 16 :** రాజన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూదమల్ల దేవరాజు ఆధ్వర్యంలో 53 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కును అదే గ్రామానికి చెందిన సూదమల్ల పరశురాములు తండ్రి బాలయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ముక్క శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి బాపిరెడ్డి ఊడుగుల సురేందర్ కటిక రవి దండం నరసింహులు సూదమల్ల శ్రీనివాస్ నాంపల్లి శ్రీనివాస్ కల్లూరు వెంకటరమణ నెమలికొండ బాబు చల్ల రాజిరెడ్డి గ్యాదర్ బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చల్ల సుజాత భర్త సంజీవరెడ్డి మరియు గోగురి పవిత్ర భర్త ఉమేష్ మరియు ఆరెల్లి రవళి భర్త సాయి వీరికి మొదటి విడత బిస్మిట్ వరకు అయినది కాబట్టి వీరి బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు జమ కావడం జరిగినది అందుకు వీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు సిరిసిల్ల ఇంచార్జ్ మహేందర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి కోసం దుబాయికి వెళ్లి, ఏజెంట్ చేతిలో మోసపోయి

**-కాపాడాలంటూ ఎండపల్లి వాసి వీడియో కాల్**



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 16 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మంతెన కిరణ్ అనే యువకుడు జీవనోపాది కోసం గల్ఫ్ ఏజెంట్ మాటలు నమ్మి దుబాయ్ బాట పట్టి మోసపోయిపని పాట,తిండి లేక దుబాయ్ లో పైపులల్లో తల దాచుకొని బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తూ తమను ఇండియా కి రప్పించి కాపాడాలని కుటుంభీ కులకు వీడియో కాల్ ద్వారా సమాచారం అందించడం తో తమ కుమారున్ని రక్షించాలని తల్లితంద్రులతోపాటు, భార్య, పిల్లలు ప్రభుత్వానికి మొరపెట్టు కుంటున్నారు. కంపెనీ వీసా అని నమ్మించి ఏజెంట్ దుబాయ్ కి పంపించాడని కొన్ని రోజులు అక్కడి వారు ఉంచుకొని ఐడి కార్డులు, సిమ్ లు లాక్కొని అక్కడి సిఐడి కి అప్పగించారని,వారు విడిచిపెట్టడంతో పైపులల్లో తలదాచు కొంటున్నామని, తిండి లేక కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నామని, ఎలాగైనా తమను రక్షించి భారత్ కు తీసుకెళ్లాలని మంతెన కిరణ్ వీడియో కాల్ ద్వారా మొరపెట్టు కున్నారు. ఈయన తోపాటు మరో ఎనిమిది మంది పరిస్థితి ఇలాగేఉందని తెలిపారు. ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టి మోస పోతున్న ఉపాధి కూలీల సంఘటనలు తరచుగా జరుగుతూనే ఉన్నా, ఉపాధి ఆశలోపడి దుబాయ్ తదితర దేశాలకు వలస వెళ్లి గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపో తూ దుబాయ్ జైళ్ళల్లో మగ్గుతు ఇబ్బందులుపడుతూనేఉన్నారు అమాయకులను ఆసరా చేసుకొని డబ్బు ఆశ చూపి మోసాలకు పాల్పడుతున్న ఎజెంట్ల ఆగడా లకు ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. కిరణ్ వీడియో కాల్ ద్వారా సమాచారం అందుకొన్న కుటుంభీకులు దుబాయ్ లో చిక్కుకున్న కిరణ్ కు రక్షణ కల్పించి భారతదేశానికి రప్పిం చాలని ప్రభుత్వం తోపాటు ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు పుట్టెడు దుఃఖంతో మొరపెట్టు కొంటున్నారు.

# దళితద్రోహి కేంద్ర మంత్రి బండి

**-దళితులపై దాడిచేసిన మార్వాడీలకు కేంద్ర మంత్రి మద్దతా?**

**-ఓటు బ్యాంకు రాజకీయాలకోసం కుల మాటలను వాడుకుంటున్న బిజెపి**

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర నేత తిప్పారపు సంపత్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఆగస్టు 16 :** రాష్ట్ర రాజధాని నడిబొడ్డు న మార్వాడీలు దళితులపై అకారణంగా దాడి చేస్తే బాధ్యతాయుతమైన కేంద్రమంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ దాన్ని ఖండించకపోగా మార్వాడి సామజిక వర్గానికి మద్దతు ఇవ్వడం దారుణమని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ విమర్శించారు. శనివారం అయన హుజురాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దళితులపై దాడిని అందరూ ముక్త కంఠంతో ఖండించారని కానీ బండి సంజయ్ మాత్రం మార్వాడిలకు మద్దతుగా మాట్లాడడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. దీన్ని బట్టి కేంద్ర మంత్రికి దళితులపై ఎంత ద్వేషముందో బహిర్గతమైందని, ఓట్లకోసం అయన కులాలను మాటలను వాడుకుంటారని, రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలిత ప్రాంతాల్లో కులాల, మతాల పేరుతో దాడులు చేస్తే అధికారంలో ఉన్న తమను అడ్డుకునే వారు లేరనే నియంత ధోరణితో వ్యవహరిస్తున్న బిజెపి నాయకులు తెలంగాణలో కూడా అలానే వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని, ప్రతి దాడులు తప్పవని సంపత్ హెచ్చరించారు. దళితులు అంటే అసమర్థులు కాదని, రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నారని, అయినప్పటికీ సంయమనం పాటిస్తూ ఎక్కడా ప్రతిదాడి చేయడం లేదని అయన స్పష్టం చేసారు. దళితులు కన్నెర్ర చేస్తే.. మార్వాడి, గుజరాతీలు, బీజేపీ నేతలు రాష్ట్రం దాటి వెళ్లబోరని సహనాన్ని అసమర్థతగా భావిస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ లాంటి వారికి తెలంగాణ దళిత సమాజం తగిన బుద్ధి చెబుతుందని అయన హెచ్చరించారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా సాంస్కృతిక పోటీలు

**-విజేతలకు బహుమతులు ,ప్రశంసా పత్రాలు అందజేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 16 :** సకల కళ సాంస్కృతిక సంఘం మరియు ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు స్థానిక కళాభారతి ఆడిటో రియంలో ఘనంగా నిర్వహించారు. కృష్ణుని వేషాధారణ గొల్లభామల వేషధారణ పై ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోటీ ప్రదర్శనలు నిర్వహించారు. ఐదు సంవత్సరాలలోపు ఒక విభాగం ఆరు సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వరకు రెండవ విభాగంగా పోటీలు నిర్వహించారు.ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పోటీలను తిలకించి అనంతరం విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు.మంచి వేషధారణ తో కృష్ణుని పాటకు నృత్యం చేసిన వారికి నరేందర్ రెడ్డి అయిదు వేల పదహార్లు బహుమతి అందజేశారు.పోటీలకు న్యాయ నిర్ణయితగా బ్లూ మెన్ మాస్టర్ రామకృష్ణ గారు వ్యవహరించి 9 మంది విజేతలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులైన బాలబాలికలు కృష్ణుడు, గొల్లభామల వేషధారణలో ఎంతో ముచ్చటగా తయారై ప్రదర్శనలు ఇవ్వడం ఎంతో ఆనందదా యకమ న్నారు. సమాజంలో సంస్కృతి యొక్క విలువలు పెంచే బాధ్యతను తీసుకున్నది కళాకారులె అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాధాకృష్ణ బృందం, అనంతారం గ్రామం చెందినశ్రీ రాధాకృష్ణ భజన మండలి ప్రదర్శనలు శ్రోతలను ఎంతగానో అలరించాయి.ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర భజన మండలి అధ్యక్షులు రామ్ రెడ్డి గారు, సకల కళల సాంస్కృతిక సంఘం అధ్యక్షులు ప్రవీణ్ సల్వాజి గారు, కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విష్ణు దాసు గోపాలరావు గారు, ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ ఫౌండర్ బుర్ర నటరాజు గారు, డ్యాన్స్ మాస్టర్ బ్లూ మెన్ రామకృష్ణ , తిప్పబత్తిని రవి, పంజాల శ్రీధర్ గౌడ్ గారు, సల్వాజి సంధ్య గారు, పొన్నాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మేకల మారుతి యాదవ్ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కలిసి సన్మానం చేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ద్వారా కల్వచర్ల గ్రామంలో నిత్యవసర సరుకులు, ఉచిత కంటి ఆపరేషన్లు, ఆర్థిక సహాయం మొదలగు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి గ్రామంలోని పేద ప్రజలను సహాయం చేయాలని అలాగే ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంథనిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**-రాధాకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి, శ్రీ కోదండ రామాలయంలో వేదమంతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తుల సందర్శనతో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే పట్టణంలోని పాఠశాలల్లో చిన్నపిల్లలు రాధాకృష్ణుల వేషధారణలో కనువిందు కలిగించారు.శ్రీ కృష్ణుని గురించి అన్ని విషయాలు తెలుసుకోవడం వలన ఈ పండగ కళ మరింత పెరుగుతుంది. కృష్ణుడు తన అవతారంలో స్నేహితుడు, మార్గదర్శి, తత్వవేత్తగా భారత సంస్కృతిని, మన జీవితాలను అనేక రకాలుగా ప్రభావితం చేసారు. అల్లరి కృష్ణుడు, కొంటె కృష్ణుడు, వెన్న దొంగ, వెన్న గోపాలుడు పలు రకాల పేర్లతో శ్రీ కృష్ణుడిని మనం పిలుస్తూ మరిస్తూ ఉంటాం. చెడును అంతమొందించి మంచిని పెంచేందుకు శ్రీకృష్ణుడు అవతరించాడు. తన అల్లరి చేష్టలతో విసుగుపుట్టించినా ఆ చిలిపి కృష్ణుడంటే వయసులో ఉన్న ఆడపిల్లలకు, పెద్దవాళ్లకు, చిన్నవాళ్లకు సైతం అందరికీ ఇష్టమైన దైవం. శ్రీ కృష్ణుడు జన్మించిన (అవతరించిన) రోజే "శ్రీ కృష్ణాష్టమి". ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆయనకు ఇష్టమైన నైవేద్యాలు, పూజలు, అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## నేటి నుండి సింహా సంక్రమణం ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 16 :** ప్రతి సంవత్సరం వచ్చే 12 సంక్రాంతుల్లో సింహా సంక్రాంతి ఒకటి. సింహా సంక్రాంతి సమయంలో సూర్య గ్రహం కర్కాటకం నుంచి సింహ రాశిలో సంచారం చేస్తారు. సింహ సంక్రాంతికి సింహా సంక్రమణం అని కూడా పేరు ఉంది.

**సింహ సంక్రాంతి రోజు ఏమి చేయాలి ముఖ్యమైన ఆచారాలు :**

సింహ సంక్రాంతి రోజున ముఖ్యమైన ఆచారం పుణ్య స్నానం ఆచరించడం. పవిత్ర జలం లో మాత్రమే పుణ్య స్నానం చెయ్యాలి. సింహా సంక్రమణం రోజున నరసింహా స్వామి, వెంకటేశ్వర స్వామి, విష్ణుమూర్తిని ఆలయాలను సందర్శించి దర్శించుకోవాలి. దేవునికి పవిత్ర స్నానం తర్వాత కొబ్బరి నీళ్లను మాత్రమే అభిషేకం కోసం వినియోగిస్తారు. వినాయకుడి పూజ ఈ భోజనం ప్రారంభిస్తారు. విష్ణుమూర్తికి హూవిన పూజ 30 రోజుల పాటు నిర్వహిస్తారు. పువ్వులు, పండ్లు, తీపి పదార్థాలు దేవుడికి సమర్పించిన తర్వాత ప్రసాదంగా స్వీకరిస్తారు.విష్ణుమూర్తి ప్రధాన ఆలయంలో భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు.

# కడెం ప్రాజెక్టు నీటి విడుదల...పెరిగిన గోదావరి ఉధృతి

**-గోదావరి తీరప్రాంతాల ప్రజల అప్రమత్తం**
**-కోటిలింగాల గోదావరి వద్ద పోలీస్ హెచ్చరిక బోర్డు**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 16 :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టునిండుకుండగా మారడం తో ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని క్రిందికి వదలడంతో గోదావరి పరి వాహక ప్రాంత గ్రామాల ప్రజలను అధికారులు అప్రమ త్తం చేశారు. శనివారం ఉదయం జగిత్యాల జిల్లా వెల్గటూర్ లో భారీ వర్షం కురియడంతో పాటు కోటిలింగాల వద్ద గోదావరినది ప్రవాహం పెరగుతుండడంతో స్నాన ఘట్టాల వద్ద పోలీసులు హెచ్చరిక బోర్డులు అమర్చారు. యాత్రికులు స్నానాల కోసం గోదావరి నీటిలోకి దిగరాదని,మత్స్యకారులు చేపలు పట్టేందుకు గోదావరినది ప్రవాహంలోకి వెళ్ళరాదని, రెవిన్యూ, పోలీస్ అధి కారులు బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన,ఋతుపవన ద్రోణి కారణంగా మరోమూడు రోజుల పాటు అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి ప్రాంతంలో 17.4 సెంటిమీటర్లఅత్యధికవర్షాపాతం నమోదు అయ్యింది. జగిత్యాలతో పాటు 8 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారి చేశారు. మంచిర్యాల ఆదిలాబాద్, ఆసిఫా బాద్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. వెల్గటూర్ మండలంలో గోదావరి తీరంలోని లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, భారీ వర్షాలు, వరదల వల్ల ఎలాంటి ఇబ్బంది కలిగినా వెంటనే సమాచారం అందజే యాలని రెవిన్యూ శాఖ పోలీస్ అధికా రులు ప్రజలకు సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున శిథిలావస్తకు చేరిన ఇళ్లలో నివసించ రాదని,విద్యుత్తు స్థంబాలను తాకరాదని, వాగు లు వంకల్లో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉండడంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ఆధార్ కార్డును ఓటరు జాబితాతో లింక్ చేయాలి

**-చీఫ్ ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాసిన మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 16 :** ఆధార్ కార్డును ఓటరు జాబితాతో లింక్ చేయాలని కోరుతూ మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి శనివారం చీఫ్ ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాశారు. దేశంలో పార్లమెంట్, శాసనసభ, స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించి ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛ పూరిత వాతావరణంలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోనే బాధ్యత ఎన్నికల కమిషన్పై ఉందన్నారు. దేశంలో ప్రతి సంక్షేమ పథకానికి లబ్దిదారుల ఎంపికకు ఆధారంగా భావించే ఆధార్ కార్డును ఎన్నికల కమిషన్ బీహార్ రాష్ట్రానికి సంబంధించి ఓటరు లిస్టు స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్లో ఓటరు గుర్తింపు కార్డు జాబితాలో ఆధార్కార్డును గుర్తింపుకార్డుగా పరిగణలోకి తీసుకోకుండా 65లక్షల ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించడం భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును కాలరాయడమేనన్నారు. ఉమ్మడిరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన అనంతరం అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణలో రెండు చోట్ల ఓటరు జాబితాలో ఉన్న ఓటర్ల సంఖ్య లక్షల్లో ఉండటంతో వారు శాసనసభ, స్థానికసంస్థల ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఆస్కారం ఉందన్నారు. స్థానికసంస్థల ఎన్నికలకు సంబంధించి ఇటు పట్టణాల్లో, అటు గ్రామాల్లో రెండు చోట్ల ఓటుహక్కు కల్గి ఉన్న ఓటర్లు స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రభావితం చూపే అవకాశం ఉన్నందున ఆధార్ కార్డును ఓటరు జాబితాకు లింక్ చేయడం ద్వారా ఓటు డూప్లికేసిని నిలువరింపచేయవచ్చని లేఖలో పేర్కొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, ఇండ్లు ఇప్పిస్తా

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**
**-ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ కు ఫోన్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), ఆగస్టు 16 :** శాసనసభ్యునిగా తన గెలుపును 90 శాతం మంది జర్నలిస్టులు కోరుకున్నారని, ఎన్నో ఏళ్లుగా ఇంటి స్థలాలు, ఇండ్ల కోసం పోరాడుతున్న జర్నలిస్టుల సమస్యను పరిష్కరిస్తానని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లిలోని క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీడబ్ల్యుజేఎఫ్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేను కలిసి పెద్దపల్లి పట్టణం, మండల పరిధిలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల జాబితాతో కూడుకున్న వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు గత తొమ్మిదేళ్లుగా తాము ఇళ్ల స్థలాలు, ఇండ్ల కోసం పోరాటం చేస్తున్నామని, కానీ గత ప్రభుత్వం తమ సమస్యలను తీర్చలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తమకు ఆశలు కలిగాయని, ఈ విషయమై ఎమ్మెల్యే విజయరమణ రావుతో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ విషయమై సానుకూలంగా ఎమ్మెల్యే సూచనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించామని జర్నలిస్టులు వివరించారు. అలాగే ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కలెక్టరేట్ కు సమీపంలో గల సర్వే నంబర్ 129లో 5 గుంటల ప్రభుత్వ భూమిని ఇప్పించాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల కోరుతున్న కోరికలు న్యాయమైనవని, గత ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వ స్థలాలను గుర్తించి అర్హులైన



జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని, సొంత ఇంటి స్థలం ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ వెంటనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫోన్ చేసి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు గాను పెద్దపల్లి పట్టణం, శివారులో ప్రభుత్వ భూములను త్వరగా గుర్తించాలని చెప్పారు. అలాగే ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టులకు 50 శాతం రాయితీ ఇప్పించే విధంగా జర్నలిస్టులు ఇచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విజయరమణా రావుకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, నారాయణదాసు అశోక్, చింతకింది చంద్రమౌళి, పోగుల విజయ్ కుమార్, ఎండి గౌస్ పాషా, బాలసాని రాజయ్య, బాలసాని వెంకటేశం గౌడ్, కొండ లింగమూర్తి యాదవ్, వీరమల్ల విద్యాసాగర్, ఆకుల రమేష్, తిరుమల సురేష్, జర్నలిస్టులు జంగా సంపత్, కుమ్మరి ముఖేష్, చేగొండ రవికుమార్, కన్నూరి ఆంజనేయులు, ఎండి ఇబ్రహీం, కొత్తకొండ సతీష్, రావుల చంద్రమౌళి, బొల్లి సత్యనారాయణ, అడిచెర్ల రమేష్, మాజిద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో దొంగల ముఠా అరెస్టు



**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘుచందర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 16 :** జగిత్యాల జిల్లాలో దొంగల ముఠా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. శనివారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, రాయికల్ ఎస్ఐ సుధీర్రావులకు వచ్చిన సమాచారంతో పోలీసులు రాయికల్ శివారులో లలిత ఆలయం వద్ద గల మామిడితోటలో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వీరిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలపల్లి గ్రామానికి చెందిన వనం పాపయ్య, టిఆర్నగర్కు చెందిన వనం రాము, దాసరి రవిగా గుర్తించామన్నారు. మరోక నిందితుడు బాన్సువాడకు చెందిన జగన్నాథం కృష్ణ పరారీలో ఉన్నట్లు తెలిపారు. రాయికల్ పోలీస్ స్టేషన్లో వీరిపై ఆరు కేసులు నమోదయ్యాయని, నిందితుల వద్ద నుండి 12 తులాల బంగారం, రూ.15వేల నగదు, 3 సెల్ఫోన్లు, ఒకారు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు ముఠాగా ఏర్పడి జగిత్యాల, రాయికల్, మల్యాల, భూపాలపల్లి, భద్రాచలం పరిసరాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఎస్ఐలు సధాకర్, సుధీర్రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షాట్ పుట్ విభాగంలో దార రోహిత్‌కు ద్వితీయ బహుమతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 16 :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలురు మంథని లో శు క్రవారం రోజున 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని క్రీడా పోటిలను నిర్వహించుకున్న సందర్భంగా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మరియు మంథని గురుకుల పేరెంట్స్ కమిటి చైర్మన్ దార మధు ద్వితీయ పుత్రుడు దార రోహిత్ షాట్ పుట్ విభాగంలో ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ సాధించారు. ఇట్టి బహుమతిని ప్రిన్సిపాల్ మరియు తండ్రి చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా దార మధు మాట్లాడు తూ తన కుమారుడికి తన చేతుల మీదుగా బహుమతిని ప్రదానం చేయ డం చాలా ఆనందంగా ఉందని మరి యు తమ పిల్లలు చదువుల్లో ఆటల్లో విజేతలుగా నిలిస్తే తల్లితండ్రులకు అంతకుమించన ఆనందం మరి ఏమీ ఉండదని అన్నారు. అందుకని తల్లితండ్రులు పాఠశాలకు వచ్చినప్పుడు తమ పిల్లల యొక్క ఆటల మరియు చదువు యొక్క ప్రగతిని తెలుసు కోవాలని పేర్కొన్నారు. అలాగే పి డి బి. రమేశ్, పి ఇ టి పి. పుష్పలత లకు కృతజ్ఞతలు తెలియజేశారు.